# విధుల పట్ల నిర్లక్ష్యంపై ఇస్తే ఉపేక్షించేది లేదు

**పట్టుదల క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి**

**జిల్లాలోని అన్ని విద్యాసంస్థలలో హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్, ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలి**

**కస్తూరిబా గాంధీ విద్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ: జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**







**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మార్చి 04:** విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని వారిపై శాఖ పరిమళి చర్య తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ హెచ్చరించారు. బుధవారం జిల్లాలోని కేసముద్రం మండల కేంద్రంలోని (కేజీబీవీ) కస్తూరిబా గాంధీ విద్యాలయంను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యాలయంలోని స్టోర్ గది, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, స్టడీ రూమ్, పరిసరాలను పరిశీలించారు. అనంతరం తరగతి గదులలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వారికి అందిస్తున్న సౌకర్యాలు, డైట్ మెనూ, తరగతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న పరీక్షల నేపథ్యంలో షెడ్యూలు ప్రకారం పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులకు ఏలాంటి మానసిక ఒత్తిడి లేకుండా వారికి అర్థమయ్యే విధంగా నూతన డిజిటల్ తరగతులు ప్రాక్టికల్స్ ద్వారా విద్యను అందించాలని, పక్కాగా డైట్ మెనూ ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం స్నాక్స్ అందించాలని, తద్వారా పిల్లలు మంచి వాతావరణంలో విద్యను కొనసాగించి ఉత్తమ ఫలితాలు సాధించుటకు ఉపయోగపడతాయన్నారు. ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు కచ్చితంగా సమయపాలన పాటించి సిలబస్ పూర్తి చేయాలన్నారు. ప్రతి విద్యార్థిని, గమనిస్తూ ఉండాలని, విద్యలో వెనుకబడిన పిల్లలను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి ప్రోత్సహించాలన్నారు సూచించారు. ప్రత్యేక అధికారులు ఇప్పటికే వారికి కేటాయించిన విద్యా సంస్థలలో తనిఖీలు నిర్వహించి ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించడం జరుగుతుందని, ప్రతిరోజు ఉదయం సాయంత్రం వసతిగృహాలు, విద్యా సంస్థల నివేదికలు సమర్పించాలని సూచించారు. కేజీబీవీ పాఠశాలలో పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలలో నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపల్, స్పెషల్ అధికారినీ సోమలక్ష్మిని పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి వారికి కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించాలని, లేనిపక్షంలో శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలు కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, స్థానిక తహసిల్దార్ వివేక్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# హోలీ ముసుగులో యువత ప్రాణాలను పణంగా పెట్టొద్దు

**సహజ సిద్ధ రంగులతోనే హోలీ జరుపుకోవాలి**


**రంగారెడ్డి జిల్లా బీసీ సేన అధ్యక్షుడు సదర్ శీను యువతకు పిలుపు**

**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి04:** రంగారెడ్డి జిల్లాలో హోలీ పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని జిల్లా బీసీ సేన అధ్యక్షుడు కేశ మౌని సదర్ శీను యువతకు సూచించారు. రసాయనాలతో తయారైన కృత్రిమ రంగులు ఆరోగ్యానికి హానికరమని, అలాంటి రంగులను ఉపయోగించడం వల్ల చర్మవ్యాధులు, కంటి సమస్యలు, శ్వాసకోశ ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. హోలీ పేరుతో మద్యం సేవించడం, అజాగ్రత్తగా వాహనాలు నడపడం, రహదారులపై హడావుడి చేయడం వంటి చర్యలు ప్రాణాపాయానికి దారి తీస్తాయని హెచ్చరించారు. పండుగ ఉత్సాహం పేరుతో యువత తమ ప్రాణాలను పణంగా పెట్టకూడదని, బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ప్రకృతికి హాని కలగకుండా సహజ సిద్ధమైన పూలు, కుంకుమ, పసుపు వంటి పదార్థాలతో తయారైన రంగులను వినియోగించాలని, నీటిని వృథా చేయకుండా పర్యావరణహితంగా పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. హోలీ అనేది స్నేహబంధాలను బలోపేతం చేసే పండుగ అని, పరస్పర గౌరవంతో, ఆనందంతో, సురక్షిత వాతావరణంలో జరుపుకుంటేనే పండుగకు అసలైన అర్థం ఉంటుందని సదర్ శీను పేర్కొన్నారు. యువత సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ ఆరోగ్యకరమైన హోలీ సంస్కృతిని కొనసాగించాలని ఆయన కోరారు.



# అక్షరశిక్షణల పవిత్ర అనుబంధం

**• సీనియర్ జర్నలిస్టు కస్తూరి శ్రీదేవి మరియు రంగనాథ్ పుణ్య దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు**



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి04:** జీవితంలో కొన్ని బంధాలు దేవుడిచ్చిన వరంగా నిలుస్తాయి. అలాంటి ఆధ్యాత్మికతతో కూడిన అక్షరశిక్షణల అనురాగ బంధం కస్తూరి రంగనాథ్‌శ్రీదేవి దంపతులది. రంగనాథుని కలం నుండి జాలువారే ప్రతి అక్షరం సమాజాన్ని మేల్కొలిపే శక్తిగా మారింది. జర్నలిస్టుగా నిజాయితీ, రచయితగా భావుకత, సమాజ సమస్యలపై అంకితభావం ఇవన్నీ ఆయన వ్యక్తిత్వానికి నిలువెత్తు నిదర్శనం. ఆయన రాసే ప్రతి పంక్తి ప్రజా చైతన్యానికి దీపస్తంభంలా వెలుగులు విరజిమ్ముతోంది. అదే విధంగా శ్రీదేవి చిరునవ్వు వెనుక ఉన్నది సేవామూర్తి హృదయం. ఉత్తమ ఉపాధ్యాయురాలిగా చిన్నారుల భవిష్యత్తును బంగారుమయం చేయాలనే తపనతో ఆమె నడిచే బాట ఎందరికో ఆదర్శంగా నిలుస్తోంది. జ్ఞానాన్ని పంచడం ఆమెకు వృత్తి మాత్రమే కాదు, అది ఓ పవిత్ర ధర్మం. అక్షరానికి అర్థం ఎంత అవినాభావ సంబంధమోడ పుస్తకానికి జ్ఞానం ఎంత పవిత్రమో.. అలాంటి అనుబంధమే ఈ దంపతులది. ఒకరు కలం పట్టి సమాజాన్ని చైతన్యపరుస్తుంటే, మరొకరు పాఠం చెప్పి భావి తరాలను తీర్చిదిద్దుతున్నారు. కలం పట్టిన చేయి.. కమ్మని పాఠం చెప్పే చేయి ఈ రెండు చేతులు కలిసినప్పుడు అది కేవలం కుటుంబ బంధం కాదు సమాజానికి మార్గదర్శకమైన దాంపత్య దీక్ష. రోజు తమ పెళ్లి రోజు వేడుకను ఆనందంగా జరుపుకుంటున్న కస్తూరి రంగనాథ్ శ్రీదేవి పుణ్యదంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. వారి దాంపత్య జీవితం శాంతి, సౌఖ్యం, ఆయురారోగ్యాలతో నిండిపోవాలని, మరెన్నో సంవత్సరాలు అక్షరశిక్షణల సేవ కొనసాగాలని ఆకాంక్షిస్తూడ

# ఘనంగా బ్రాహ్మణ కొత్తపెల్లి సర్పంచ్ యాకాంతం గౌడ్ జన్మదిన వేడుకలు

**• బ్రాహ్మణ కొత్తపల్లి సర్పంచ్‌ను శాలువాతో సత్కరించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ప్రశాంత్ • సేవా కార్యక్రమాలతో హోరెత్తిన నెల్లికుదురు మండలం - శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 4:** నెల్లికుదురు మండల కేంద్రంలోని నిరంతరం ప్రజాక్షేమమే ధ్యేయంగా, గ్రామాభివృద్ధి కోసం శ్రమిస్తున్న బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామ సర్పంచ్ చిర్ర యాకాంతం గౌడ్ జన్మదిన వేడుకలు బుధవారం మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ప్రజాసేవలో ముందుండే నాయకుడిగా పేరుగాంచిన ఆయనకు గ్రామ ప్రజలు, అభిమానులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ యూత్ మండల ఉపాధ్యక్షులు ప్రశాంత్ యాకాంతం గౌడ్‌కు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయనను శాలువాతో కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధిలో యాకాంతం గౌడ్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు. ప్రజల కష్టసుఖాల్లో తోడుండే ఇటువంటి నాయకులు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. సర్పంచ్ జన్మదినాన్ని పురస్కరించుకుని గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆనందోత్సాహాల మధ్య వేడుకను నిర్వహించారు. నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సర్పంచ్‌పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. తన పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన నాయకులకు, గ్రామస్తులకు, అభిమానులకు చిర్ర యాకాంతం గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## వేంపల్లెలో ఘనంగా టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి పుట్టిన రోజు వేడుకలు



**తొలి అక్షరం/వేంపల్లె మార్చి 04:-** వేంపల్లె మండల టిడిపి కన్వీనర్ రామముని రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా బుధవారం వేంపల్లె లో జర్నలిస్టులతో కలిసి అభిమానులు కేక్ ను కట్ చేసి పలువురికి పంపిణి చేశారు. ఇలాంటి మరిన్ని పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని పలువురు కోరారు. అలాగే పట్టణంలోని పలు ప్రాంతాల్లో వేంపల్లి మండల మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వల్లి, టిడిపి నాయకుడు మహమ్మద్ తదితర నాయకుల టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో కేకు లు కట్ చేసి వేంపల్లి మండల కన్వీనర్ రామముని రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు నామా వేమ కుమార్, బిసి మండల నాయకుడు డక్కా రమేష్ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## మోటర్ బైకును ఢీకొట్టిన కారు - వ్యక్తి తీవ్ర గాయాలు

**తొలి అక్షరం/వేంపల్లె మార్చి 04:-** వేంపల్లి పట్టణ సమీపంలోని పులివెందుల - కడప బైపాస్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గోపాల్ అనే వ్యక్తికి తీవ్ర రక్త గాయాలు అయ్యాయి. బుధవారం వేంపల్లెకు చెందిన గోపాల్ అనే వ్యక్తి టివిఎస్ మోటర్ బైకులో కడప బైపాస్ రోడ్డులో వెళ్లుతుండగా అటుగా వస్తున్న కారు ప్రమాదవశాత్తు టివిఎస్ మోటర్ బైకును ఢీకొట్టింది. దీంతో మోటర్ బైకు కారు కిందికి దూసుకొని వెళ్లడంతో బైకులో ప్రయాణిస్తున్న గోపాల్ కు తలకు బలమైన గాయం కావడం జరిగింది. దీంతో గాయపడిన వ్యక్తిని 108 ద్వారా వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్సలు చేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి పరిస్థితి విషమం కావడంతో మెరుగైన వైద్యం కోసం కడపకు తరలించారు. బాధిత కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుపాల్ నాయక్ తెలిపారు.

## రాజ్యసభ అభ్యర్థిగా వేంనరేందర్ రెడ్డి పేరు ఖరారు..

**కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం**

**మహబూబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి హర్షం వ్యక్తం**

**కేంద్ర, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 4:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర వహించిన ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేంనరేందర్ రెడ్డి ను కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ ఎంపీ అభ్యర్థిగా కేంద్ర నాయకత్వం పేరు ఖరారు చేయడంతో పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. స్నేహశీలి, మృదు స్వభావి, అపర చాణిక్యుడిగా పేరుగాంచిన ఆయన ఎల్లప్పుడూ నవ్వుతూ పలకరించే నాయకుడిగా ప్రజల మన్ననలు పొందారు. ఈ సందర్భంగా మహబూబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి మాట్లాడుతూ, ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మంత్రివర్గ సభ్యులు మరియు శాసనసభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పట్ల నిబద్ధతతో సేవలందించిన వేంనరేందర్ రెడ్డికి ఈ గౌరవం దక్కడం తెలంగాణ కాంగ్రెస్‌కు గర్వకారణమని పేర్కొన్నారు. రాజ్యసభలో ఆయన సేవలు రాష్ట్ర ప్రయోజనాల సాధనకు మరింత దోహదం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

